## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కందుకూరు

## సంగ్రహణాత్మక మదింపు –2 (2014-15)

## 7వ తరగతి – తెలుగు

విద్యార్థి పేరు :---------------------- సమయం : 2½

క్రమసంఖ్య :------------- మార్కులు :100

| విద్యా ప్రమాణాలు | వినడం ఆలోచించి మాట్లాడడం | ధారళంగా చదవడం అర్థం చేసుకోవడం | స్వీయ రచన | సృజనాత్మకత | పదజాలం | ప్రశంస | భాషాంశాలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | I మౌఖికం | II | III | IV | V | మౌఖికం | VI | |
| కేటాయించిన మార్కులు | 05 | 20 | 30 | 20 | 10 | 05 | 10 | 100 |
| పొందిన మార్కులు | | | | | | | | |
| గ్రేడు | | | | | | | | |

I. మౌఖిక పరీక్ష – 10 మార్కులు

అ) వినడం మాట్లాడడం – 5 మార్కులు

ఆ) ప్రశంస – 5 మార్కులు

### రాత పరీక్ష– 90 మార్కులు

II. చదవడం – రాయడం (20 మార్కులు)

అ) క్రింది పేరా చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి 5x2 = 10 మా.

జనపదం అంటే గ్రామం. జనపదంలో నివశించే వాళ్ళు జానపదులు – వీళ్ళు ప్రదర్శించే కళలను జానపద కళలు అంటారు. యక్షగానం, వీధి నాటకం, వీరభద్ర విన్యాసాలు, హరికథ, బుర్రకథ , బుర్రకథ వంటివి కొన్ని జానపద కళారూపాలు వీటిని కాపాడుకోవలసిన బాధ్యత మనపై ఉంది.

1. జనపదంలో నివసించే వాళ్ళను ఏమంటారు?
2. జానపద కళలు అంటే ఏమిటి?
3. గ్రామం అనే పదానికి మరో అర్థం ఏమి?
4. జానపద కళారూపాలు అని వేటిని అంటారు?
5. జానపద కళలను మనం ఎందుకు కాపాడుకోవాలి?

ఆ) క్రింది పేరాను చదివి సామెతలను గుర్తించి రాయండి. 1x5=5

అప్పుచేసి పప్పు కూడు తినకుండా కోటి విద్యలు కూటి కొరకే కాబట్టి మట్టిలో మాణిక్యం లాగా ఏదో ఒక విద్యను నేర్చుకొని తిన్న ఇంటి వాసాలు లెక్క పెట్టడం మాని మూడు పువ్వులు ఆరు కాయలుగా జీతంలో వృద్ధి చెంది.

1.
2.
3.
4.
5.

ఇ) క్రింది పద్యాన్ని చదివి భావాన్ని సొంత మాటల్లో రాయండి. 5x1=5

పుస్తకముల నీవు పూవువోలెను చూడు
చింప బోకు మురికి చేయబోకు
పరుల పుస్తకముల నెరవు తెచ్చితివేని
తిరిగి యిమ్ము వేగ, తెలుగుబిడ్డ!

III. స్వీయ రచన ( మార్కులు 30)

అ) క్రింది వ్యాసరూప ప్రశ్నలలో ఏవైన రెండింటికి సమాధానాలు రాయండి. 2x10=20

1. అతిథి మర్యాద పాఠం ఆధారంగా మానవులందరూ అలవరచుకోవలసిన మంచి గుణాలు ఏమిటి?
2. తెలుగు భాషను కాపాడడానికి మీరు ఏం చేస్తారో రాయండి?
3. శిల్పి గొప్పదనాన్ని వివరిస్తూ సొంతమాటలలో రాయండి?

ఈ) క్రింది లఘు ప్రశ్నలలో ఏవైనా ఐదింటికి సమాధానాలు రాయండి. 5x2=10

1. మనదేశపు గొప్పతనం ఏమిటి?
2. అతిథులు అంటే ఎవరు? అతిథిమర్యాద అంటే ఏమిటి?
3. ఏదైనా ఇతర ప్రాంతాలకు వెళ్ళినపుడు అక్కడి భాషను నేర్చుకోడం అవసరమా? ఎందువల్ల?
4. పెద్దవాళ్ళు పిల్లలకు సలహాలు, సూచనలు ఇవ్వాలని ఎందుకు భావిస్తుంటారు?
5. కరువు కాటకాలవల్ల వచ్చే నష్టాలేమిటి?
6. మన భాషలో మీకు తెలిసిన కవుల పేర్లను రాయండి?

IV. సృజనాత్మక వ్యక్తీకరణ 20 మార్కులు

క్రింది వాటిలో ఏవైనా రెండింటికి సమాధానాలు రాయండి. 2x10=20

1. తెలుగు భాష గొప్పదనాన్ని గురించి, కాపాడడాన్ని గురించి నినాదాలు రాయండి.
2. మీ పాఠశాలలో జరుపుకొన్న స్వాతంత్ర్య దినోత్సవం గురించి తెలుపుతూ మీ మిత్రునికి లేఖ రాయండి?
3. బృందావనం ఎలా ఉంటుందో ఊహించి చిత్రం గీయండి. రంగులు వేయండి?

V. పదజాలం మరియు భాషాంశాలు 20 మార్కులు

ఎ) పదజాలం (10 మార్కులు)

అ) క్రింది వాటిలో గీత గీచిన పదాలకు అర్థాలను రాసి సొంతవాక్యాలు రాయండి.

1) రాముడు కపులతో కలిసి వారధి కట్టాడు.

2) భారతదేశం దిక్కులేని వారు ఎందరో వున్నారు.

ఆ) క్రింది వాక్యాలను చదివి ప్రకృతి వికృతి పదాలను గుర్తించండి.

1. సముద్రంలో అలలు ఉంటాయి. సంద్రాలలో చేపలు ఎగసిపడుతాయి.

2. ఆకాశం నిండా మేఘాలు అలముకున్నాయి. ఆకసం వర్షించడానికి సిద్ధంగా ఉంది.

ఇ) క్రింది వాక్యాలలో గీతగీచిన పదాలకు అదే అర్థాలు వచ్చే పదాలను రాయండి.

1. సర్వేంద్రియాణాం నయనం ప్రధానం అంటుంటారు.

2. వసుధ మీద అనేక జీవరాసులు నివసిస్తున్నవి.

ఈ) క్రింది వాటిలో సంబంధం లేని పదాలను గుర్తించి రాయండి.

1. ఉపన్యాసాలు, పుస్తకపఠనం, ఉపదేశాలు, సలహాలు

2. పక్షులు , పర్వతాలు, నదులు చెట్లు

ఉ) క్రింది వాక్యాలు చదివి సరైన జవాబులను గుర్తించి ఖాళీలలో రాయండి.

1. అదిగో అల్లదిగో శ్రీ హరి వాసము ------------- ( బుర్రకథ, సంకీర్తన)
2. శ్రీ మద్రమారమణ గోవిందో హరి ------------- (హరికథ, బుర్రకథ)

బి) భాషాంశాలు (10 మార్కులు)

అ) క్రింది వాటిని అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

1. చిట్టిలుక (పదాన్ని విడదీసి సంధిపేరు రాయండి)

2. ఏమి+ఏమి (కలిపి రాయండి)

3. గజేంద్రుడు ( ఈ పదాన్ని విడదీయండి)

ఆ) క్రింది వాటిని అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

1. దేశము నందలి భాషలు (ఒకే పదంగా కూర్చి రాయండి)

2. హరికథ (విగ్రహ వాక్యం రాయండి)

ఇ) అడిగిన విధంగా సమాధానం రాయండి.

గంతులు వేతురు కౌతుకమున ( ఏ అలంకారమో గుర్తించి రాయండి)

ఈ) ఈ క్రింది ఖాళీలను సరైన ప్రత్యయాలతో పూరించండి.

1. దేశము --------------- కాపాడిన వీరులు
2. వేదాలు మనదేశం ---------------- వెలిశాయి.

ఉ) క్రింది వాక్యాలను చదివి ఒకే వాక్యంగా కలిపి రాయండి.

1) రాము అన్న తిన్నాడు. రాము బడికి వెళ్ళాడు.
2) మా అమ్మ బస్సు ఎక్కింది. మా అమ్మ తిరుపతికి వెళ్ళింది.